విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గల్లంతైన బాలుడి మృత దేహం లభ్యం

విశాలాంధ్ర- రాపూరు: తెలుగు గంగ కాలువలో గల్లంతైన బాలుడి మృతదేహం ఆచూకీ లభించింది. రాపూరు వద్ద తెలుగు గంగ కాలువలో మోడిబోయిన కాంతారావు కుమారుడు మోడిబోయిన శ్రీనివాసులు(12) శుక్రవారం ఉదయం 6.30 గంటలకు కాలువ లో జారిపడడంతో ఉదయం నుంచి రాత్రి 8గంగటల వరకు రాపూరు పోలీస్ సీఐ కోటేశ్వరావు, ఎస్ఐ క్రాంతి కుమార్, సిబ్బందితో, అగ్నిమాపక సిబ్బంది,గజ ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు డక్కిలి మండలంలోని మాద వాయపా ళేం వెళ్లే దారిలో వున్న తెలుగు గంగ కాలువలో మృతి చెందిన బాలుని మృతదేహం కనుగొన్నామని, సీఐ కోటేశ్వరావు తెలిపారు. ఉదయం నుండి ఎండలు కూడా లెక్క చేయకుండా గాలింపు చేపట్టి బాలుని ఆచూకీ మృతి చెందిన బాలుని కనుగొన్న పోలీ స్, ఫైర్, అధికారులను, సిబ్బంది ని, తోడ్పడిన అందరికి కృతజ్ఞత లు తెలిపారు.

పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా యస్. పి. డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించి, సిబ్బంది నుండి అర్జీలను స్వయంగా స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. ఆర్జీల అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యాసాధ్యాలను సిబ్బందికి వివరించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధినిర్వహణలో మరణించిన కుటుంబాలు, పదవీ విరమణ పొందిన, పదవీ విరమణకు దగ్గరలో ఉన్న సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. బదిలీల విషయంలో సిబ్బంది అర్హత, ఎంపికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని అంతర్జిల్లాల బదిలీల విషయంలో ఉన్నతాధి కారులకు నివేదికలు పంపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకించి అంతర్గత బదిలీలు, అంతర్ జిల్లాల పరస్పర బదిలీలు, సాదారణ బదిలీలు, విధినిర్వహణలో మరణించిన కుటుంబ సమస్యలు, సర్వీసు సంబంధిత సమస్యల అర్జీలు స్వీకరణ. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలు భారతదేశానికే ఆదర్శవంతంగా నిలిచాయి: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు భారతదేశానికే ఆదర్శవంతంగా నిలిచాయని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం తోటపల్లిగూడూరు మండలం పోట్లపాడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా తోటపల్లి గూడూరు మండలంలో పూర్తయిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని, మూడేళ్ల పరిపాలన కొనసాగించిన అనంతరం తమ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ ఫలాలు ప్రజలకు ఎంత మేర చేరాయో తెలుసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలందరూ ముఖ్యమంత్రి సంక్షేమ పాలన పట్ల నూటికి నూరు శాతం సంతృప్తి వ్యక్తం చేయడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు, ఇంటింటికి కుళాయి, ఇళ్ల స్థలాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టామన్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారుఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, జడ్పిటీసి శేషమ్మ, సర్పంచ్ చిల్లకూరు ప్రసూనమ్మ, ఎంపీడీవో హేమలత, తాసిల్దార్ శివయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భానుడి భగభగ

- అల్లాడుతున్న ప్రజానీకం
- నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలు
- వేడిసెగలతో హడలిపోతున్న ప్రజలు
- ఉదయం నుంచే నిర్మానుష్యంగా నగరం
- గత్యంతరం లేక రాకపోకలు
- రేకుల ఇళ్లలో ఉండే ప్రజల పరిస్థితి వర్ణనాతీతం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది వేసవికాలం ప్రారంభం నుండి నిప్పుల కొలిమిలా తలపించేలా ఎండలు మండుతున్నాయి. వేడి సెగల కారణంగా ప్రజలు హడలిపోతున్నారు. ముఖ్యంగా కొండ ప్రాంతమైన రాపూరు సైదాపురం, పొదలకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, మర్రిపాడు , సీతారాంపురం మండలాలలో ఎండ తీవ్రత చాలా అధికంగా ఉంది. ఈ ప్రాంతాలలో గత నాలుగు రోజులుగా 45 నుంచి 46 డిగ్రీలు వరకు ఎండ తీవ్రత కనిపిస్తోంది. నెల్లూరు నగరంలో కూడా భానుడి భగభగలు అధికంగానే ఉన్నాయి. నెల్లూరు నగరంలోని ప్రధాన రహదారి ఆత్మకూరు బస్టాండ్ నుంచి అయ్యప్ప గుడి వరకు, అన్ని ప్రాంతాల రోడ్లన్నీ నిర్మానుష్యంగా తయారవుతున్నాయి. ఉదయం నుంచే, భానుడు ప్రతాపానికి వేడి సెగలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. తప్పనిసరి పరిస్థితులలో గత్యంతరం లేక నగర ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. మండుతున్న ఎండల కారణంగా అధిక శాతం ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు దీంతో. ప్రతినిత్యం ప్రజలతో రద్దీగా ఉండే నెల్లూరు నగరం అందుకు భిన్నంగా నిర్మానుష్యంగా దర్శనమిస్తోంది. గడిచిన రెండు మూడు రోజుల నుంచి సుమారు 46.5డిగ్రీలు ఉష్ణోగ్రతలు నగరంలో నమోదు అవుతుండడంతో ప్రజలు ఇళ్లకే పరి మితమవుతున్నారు. ఈ ఎండల కారణంగా ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రాక పోయి నప్పటికీ, ఇళ్లలోనూ వేడిసెగలు పుడుతున్నాయి. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఇళ్లలో ఫ్యానులు వేయగా వీచే గాలి చల్లగా కాకుండా, వేడి గాలులు రావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా రేకుల ఇళ్లలో నివాసాలు ఉండే ప్రజల పరిస్థితి మండే ఎండల కారణంగా వర్ణనాతీతంగా తయారైంది. వేడి గాలుల కారణంగా పేద మధ్య తరగతి ప్రజలు నివాసాలకు సమీపంలో ఉండే చెట్ల వద్దకు వారి పిల్లలను తీసుకువెళ్లి సేద తీరుతున్నారు. కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు తెల్లవారు జామునే కొనుగోలు చేసి నివాసాలలో ఉంచుకుంటున్నారు. వేడి గాలులు చల్లారిన అనంతరం సాయంత్రం ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు ఉదయం 9 గంటల వరకు, తిరిగి సాయంత్రం 7 గంటల నుంచి రోడ్లు, ప్రజలతో దర్శన మిస్తున్నాయి. ఎండల కారణంగా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రోడ్లు, నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలు ప్రజలు లేక వెలవెలబోతున్నాయి. ఈ వేసవి ఎండల కారణంగా పలువురు ప్రజలు వడ దెబ్బలకు గురవుతుండగా, మరి కొందరికి పలు చర్మ వ్యాధులు వస్తున్నాయని సమాచారం. మండుతున్న ఎండల నుంచి ప్రజలు రక్షణ పొందేందుకు వైద్యుల సలహాలు, సూచనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవసరమైతే గాని నివాసాల నుంచి బయటకు రాకూడదు. తప్పని పరిస్థితులలో ఇళ్ల నుంచి బయటకు వస్తే తాగునీరు వెంట తీసుకుని వెళ్లాలని వైద్యులు సూచిస్తు న్నారు. పిల్లలు, పెద్దలు వైద్యుల సలహా మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించాలని పలువురు వైద్యులు సూచిస్తు న్నారు. ప్రతినిత్యం ఈ వేసవి కాలంలో కొబ్బరి నీరు, మజ్జిగ సేవించడంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందచ్చని వైద్యులు తెలుపుతున్నారు. ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే కొబ్బరి నీళ్ల గతంలో ఒక లీటర్ బాటిల్ 70 రూపాయల నుంచి 80 రూపాయలు ఉండేది అయితే అది నేడు 130 నుంచి 140 రూపాయల వరకు వెళ్ళింది అయినా ప్రజలు కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేయడం లేదు. గతంలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ అధికారులు పలు ప్రాంతాలలో తాగునీటి సౌక ర్యాన్ని చలివేంద్రాల ద్వారా ఏర్పాటు చేసేవారు కానీ ప్రస్తుతం ఎక్కడ ఆ చలివేంద్రాలు కనిపించడం లేదు. అయితే నెల్లూరు నగరంలోఅక్కడక్కడ విపిఆర్ సంస్థ, లయన్స్ క్లబ్ ఇలాంటి సంస్థలు ఒకటి రెండు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశాయి. ఇది ఏమైనా గతంలో ఎన్నడూ ఇంతటి తీవ్రమైన ఎండలు లేవు.

స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ప్రజలకు సేవలందించాలి

ఈ వేసవిలో ఎండల నుంచి ఉపశమనం పొందేలా, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలకు సేవలు అందించాలి. మజ్జిగ, కొబ్బరినీరు తాగుతూ, ఎండ నుండి ఉపశమనం పొందుతున్నాము. రోడ్ల పై అవసర రిత్యా తిరగాలంటే మండే గాలులతో హడలి పోతున్నాము. తప్పనిసరి పరిస్థితులలో రాకపోకల సాగించేందుకు తాగునీరు బాటిళ్లు వెంటబెట్టుకొని వెళుతున్నాం.

- భాజన బ్రహ్మయ్య చారి, నగరవాసి

సేదతీరేలా వృద్ధులకు వసతి ఏర్పాటు చేయాలి

మండుతున్న ఎండల కారణంగా సేద తీరేందుకు, ప్రభుత్వం ప్రత్యేకంగా వృద్ధులకు వసతి స్థలాలను ఏర్పాటు చేయాలి. ఇప్పటికే అనేక మంది వృద్ధులు పలు ప్రాంతాలలో చనిపోతు న్నారని ఆరోప ణ లు ఉన్నాయి. పలువురు ఎండ తీవ్రత కారణంగా అనా రోగ్యాల బారిన పడుతున్నారు. సేద తీరేందుకు నగరంలో ప్రజలకు తగ్గట్టు చెట్లు తక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టు న్నారు. భవిష్యత్తులో ప్రజల సేద తీరేందుకు వనాలను తలపించేలా పార్కులను ఏర్పాటు చేయాలి.

- కనకలూరు స్వామి, నగరవాసి.

బయటకు రావాలంటే హడలిపోతున్నాం..

ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఇళ్ల నుంచి బయటకు అంటే హడలి పోతు న్నాము. పిల్లలు, వృద్ధులు వేడి సెగల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ అవసరాల రీత్యా ఉదయం, సాయంత్రమే బయటకు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వడదెబ్బ తగలకుండా తగు చర్యలు పాటిస్తున్నాం.

- మురళి ఆచారి, నగరవాసి.

చంద్రబాబు వివాదాస్పద వ్యాఖ్యలకు వైసీపీ నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు పెందుర్తి లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ఆందో ళన కార్యక్రమాన్ని చేపట్టారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి గుడి దగ్గర నుండి కరెంట్ ఆఫీస్ సెంటర్ లోని వైఎస్ఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా వైసీపీ ఎస్టి సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, సీనియర్ నాయకులు పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్ , ఏసు నాయుడు, నెల్లూరు మదనమోహన్ రెడ్డి, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, బెజవాడ మేఘనాథ్ సింగ్, స్వర్ణ ప్రసాద్ తదితరులతో పాటు అత్యధిక సంఖ్యలో వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణ జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సుమారు 2వేల గ్లాసుల మజ్జిగను ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయి మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న స్థితిలో ప్రజలకు దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో జనసేన కార్యకర్తలు శ్రమకోర్చి మజ్జిగ పంపిణీ చేశారని అన్నారు. ఇప్పటివరకు రెండు సార్లు మజ్జిగ పంపిణీ చేశామని వీలైనన్ని రోజులు ఈ కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను సుబ్బయ్య, తోట శేషయ్య, గడే నాగార్జున, ప్రవీణ్, వెంకీ, షేక్ ఖాలేషా, శివ, మనోహర్, రైటర్డ్ వార్డెన్ నరసయ్య, శివరామకృష్ణ, నున్న సత్యదానంద పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంకు తరలిరండి

- ఆర్యవైశ్య నేత వీరబ్రహ్మం గుప్తా

విశాలాంధ్ర - కావలి : ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం, భద్రత, సమైఖ్యత పలు అంశాలపై చర్చించేదుకు ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మెంటా వీరబ్రహ్మం గుప్తా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రైల్వేరోడ్డులో ఉన్న జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమం, భద్రత పలు అంశాలపై చర్చించేందుకు ఈ నెల 21న ఆదివారం నెల్లూరు నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు పక్కన అచ్యుత సుబ్రమణ్యం కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో రాష్ట్రంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో చాలా మంది ఆర్యవైశ్యులు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని, ఆర్యవైశ్యులు చేయి అందించటమే తప్ప చేయి చాచని వారని అన్నారు. ఆర్యవైశ్యుల పైన ఎదైనా జరిగితే మనోవేదనకు గురికాకుడదని ధైర్యంగా ఎదుర్కోవాలని దానికి ఆర్యవైశ్య మహాసభ ముందుంటదని తెలిపారు. సమయంలేదు మిత్రమా ఇప్పటికైనా ఆర్యవైశ్యులందరూ తరలి వచ్చి వారి సమస్యలు, వారి ఇబ్బందులు తెలుపుకొని ముందుకు సాగుదామని, రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ఈ సమావేశానికి కావలి పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు భవనాసి సురేష్ బాబు, తటవర్తి వాసు, పోతుగంటి శ్రీకాంత్, అన్నపూర్ణ శ్రీను, చవల రామకృష్ణ, కర్నాటి సుబ్బారావు, కోట రమేష్, గాదంశెట్టి రవి, దరిశి హరికృష్ణ పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర -లింగసముద్రం: లింగసముద్రం మండల కేంద్రం లోని ఒకటి రెండు సచివాల యాలను తహశీల్దార్ ఎంఈకె సుధాకర్ రావు ఎంపీడీ వో శేషుబాబు కలసి, లింగసముద్రం ఒకటి. రెండు సచివాలయంలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఉద్యోగుల రిజిస్టరును, హాజరు ప్రజల అధ్యయన సమస్యల పరిష్కారం తదితర అంశాలు పరిశీలించి అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ప్రభుత్వం సచివా లయ ఈ వ్యవస్థను ఏర్పా టు చేసిందని అన్నారు. దానికను గుణంగా సచివాలయాలకు పలు అధికారాలు అందజేసిందన్నారు. ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి నూరు శాతం సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన కలెక్టర్ ఆదేశాను సారం చర్యలు తీవ్రతరంగా ఉంటాయని హెచ్చరించారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర - కావలి : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్ర పటానికి సిపిఎం, జేవీవీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రమును జేవీవీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీ మేధావి పుచ్చల పల్లి సుందరయ్య ఈ దేశ రైతులు, ప్రజలు, కార్మికుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన మహ నాయకుడన్నారు. ఆయన మృతి దేశంలోని అన్ని రంగాల ప్రజలకు తీరని లోటని అన్నారు. అంతేకాకుండా మార్క్సిస్టు పార్టీ మేధావిగా సీపీఎం నిర్మాణానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపు నిచ్చారు. సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ నిర్మాత, దేశ ప్రజల సమస్యలపై పోరాడిన మహానేత, సైకిల్ మీద పార్లమెంటు కి వెళ్లి అన్ని రంగాల ప్రజల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడిన అమరజీవి సుందరయ్య అని కొనియాడారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య లేకపోవడం మార్క్సిస్టు పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని, ఆయన అందించిన పోరాటాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పోరాటాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. సీపీఎం పార్టీ చేసే పోరాటాల్లో ప్రజలు, కార్మికులు భాగస్వాములు కావాలని, ప్రజా పోరాటాల ద్వారానే మతోన్మాద కేంద్రంలోని బీజేపీ, నిరంకుశంగా పరిపాలిస్తున్న రాష్ట్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.వెంకయ్య, వై.క్రిష్ణమోహన్, జి.మదూసుధన రావు, టి.సుబ్బరామశర్మ, కందికట్టు నారాయణ, సీఐటీయూ నాయకులు వి.మల్లికార్జున రావు, షేక్ అమీర్ భాషా, కె. జాన్, జేవీవీ నాయకులు ఆకుల రమణయ్య, తోట వెంకటేశ్వర్లు, పి.జానకిరామ్, కే.హరినారపరెడ్డి, లోకసత్తా నాయకులు మాలకొండారెడ్డి, ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ. నాయకులు వి.సాయి, పి.అజయ్, ఉదయ్, కె.చెన్నయ్య, మోతే సాయి, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో సమస్యలు పరిష్కరించండి: ఎంపిపి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసే సమ స్య లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సత్వర సేవలందిం చా లని ఏఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి కోరారు. శుక్రవారం ఏఎస్ పేట ఎంపిడిఓ ఎం భాస్కర్ అధ్వర్యంలో మండలంలోని రాజవోలు శ్రీకాలనులో గడప గడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశాలు నిర్వహిం చారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అదేశముల మేరకు ప్రతి సచివాలయం లో రెండు నెలలు కు ఒకసారి గ్రామ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధతో మండల స్థాయి అధికారులు సమస్యలు పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు. ఎంపీడీఓ ప్రసంగిస్తూ శ్రీ కొలను లో మొత్తం సమస్యలు నమోదు కాగా అందులో సమస్యలు పరిష్కరించామని గడప గడపకు మన ప్రభుత్వం క్రింద గ్రామ అభివృద్ధికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయబడ్డా యని వీటిని గ్రామం లోని రోడ్ లు, మురుగు కాల్వలు కు ఖర్చు చేస్తారని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి , వైసీపీ నాయకులు సచివాలయం కన్వీనర్లు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని కృష్ణంపల్లి సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్స్ బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సచివాలయ పరిధిలోని 50 శాతం వాలంటీర్లు విధిగా బయోమెట్రిక్ హాజర్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఆయుష్మాన్ భవ సర్వేలో చాలామంది వాలంటీర్లు వెనకబడి ఉన్నారని అన్నారు. ఏఎన్ఎం ఆశ కార్యకర్తల సహకారంతో 100 శాతం సర్వేను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శిల్ప మండల కో ఆర్డినేటర్ షేక్ గాజుల, ఇమ్రాన్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మనబడి నాడు నేడు పనులు పరిశీలన

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని గడ్డం వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్రపల్లి ప్రాథమిక పాఠశాలలలో రెండో విడత లో భాగంగా జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను శుక్రవారం స్థానిక మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణం మినహాయించి తరగతి గదుల పెద్ద చిన్న మరమ్మతు పనులతో పాటు టాయిలెట్ ఎలక్ట్రికల్ వంటగది షెడ్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఈనెల 20 లోపల పూర్తి చేయాలని అన్నారు. జూన్ 5 లోపల పాఠశాలలో పెయింటింగ్ పనులు పూర్తి చేసి నూతన విద్యా సంవత్సరానికి అన్ని పనులు పూర్తిచేసి పాఠశాలలను సిద్ధం చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనయ్య ఏలీషా పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర బనగానపల్లె నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ బీసీ జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం పాదయాత్రలో పాల్గొన్నారు. పెద్దమ్మ దేవస్థానం నుండి టంగుటూరు గ్రామం మీదుగా సాగుతున్న, అశేష జనసంద్రంగా మారిన పాద యాత్రలో ఆయన వెంట నడిచారు. ఈ సందర్భంగా అక్కడి వారితో సుబ్బా నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ ప్రజా సమస్యలు తెలుసుకుని, ప్రజా నాయకుడు అయ్యారన్నారు. చంద్రబాబు, లోకేష్ లు రాష్ట్రానికి రెండు కళ్ళుగా మారారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఏమి ఇబ్బందులు పడుతున్నారో, ఎవరెవరికి ఎక్కడ సహాయం చేయాలనేది లోకేష్ తెలుసుకున్నారని, అదే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు పర్యటనలకు విశేష స్పందన వస్తుందని తెలిపారు.

నోటిపై చేసిన ప్రతి ఎకరా పంటకు బీమా వర్తింపజేసి రైతుల రక్షణ: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నోటిపై చేసిన ప్రతి ఎకరా పంటకు బీమా వర్తింపజేసి రైతుల పంటలకు రక్షణ కల్పిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార ,మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. దినపత్రికలో ప్రచురిత మైన ఉచిత బీమా ఉత్తిది అనే వార్త ను వ్యవసాయ శాఖ మంత్రి ఖండిస్తూ విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగంలో 8వ పేజీలో డాక్టర్ వైయస్ ఆర్ పంటల బీమా అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, నోటిఫై చేసిన పంటలకు బీమారక్షణకల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పంటల బీమాకు 5000 కోట్లు బకాయిలు పెడితే ఈ ప్రభుత్వం 20- 21 లో 1739 కోట్లు 21 - 22 లో 2 97 8 కోట్లు బీమా కింద రైతులకు అందించామన్నారు. ఏ సీజన్లో నష్టపోయిన రై తులకు ఆ సీజన్లోనే పంటల బీమా అందిస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఏ పంట కైనా క్రాప్ ఎక్స్పరిమెంట్ ద్వారా భీమా అమలు చేస్తారని మామిడిలో బీమా కంటే ప్రీమియం ఎక్కువగా ఉందని, రైతు కంటే ట్రేడర్ లబ్ది పొందుతున్నాడని అందువల్ల రైతుకు రక్షణ ఇస్తూ ఈ క్రాప్ విధానంలో బీమా వర్తింప చేస్తున్నామన్నారు . పంటల బీమాకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలు ఏర్పాటు చేసిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన నుండి బయటకు వచ్చి రైతుకు నిబంధనలు వర్తించకుండా కేంద్ర ప్రభుత్వం, రైతు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. మిర్చి పంటకు సంబంధించి 2019- 20 లో 90 కోట్లు 20- 21 లో 36 కోట్లు 21 -22 లో440 కోట్లు చెల్లించామన్నారు. మిర్చి పంటకు సంబంధించి 2016లో ఉన్న నిబంధనలను ఇంకా కొనసాగిస్తున్నామన్నారు . మిర్చి పంట విషయంలో టెక్నికల్ ఎవల్యూషన్ కమిటీని ఏర్పాటు చేశామని కమిటీ నివేదిక ప్రకారం తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. ఉచిత పంటల బీమా మనం అనుసరిస్తున్న విధానాలను గుర్తించి ఇతర రాష్ట్రాలు అమలు చేయడానికి ముందుకు వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మన పంటల బీమా విధానాన్ని అవలంబిస్తోందన్నారు. పంటల భీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా అమలు చేస్తోందని మంత్రి గోవర్ధన రెడ్డి తెలిపారు.

21 న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశంలోనే కాకుండా విదేశాల్లో శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. తెలుగువారి ఆత్మగౌరవం పదిలంగా ఉందంటే అందుకు కారణం ఎన్టీఆర్. ఎన్టీఆర్ తో కలిసి పనిచేసిన వారు కార్యక్రమానికి హాజరవుతారని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు కేంద్రంగా ఈ నెల 21 న నగరంలోని మినీ బైపాస్ లో గల మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో నెల్లూరు జిల్లా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించు మండపాన్ని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, చర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్ శివప్రసాద్, తాళ్ళపాక అనురాధ లు పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూనగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో సాయంత్రం ఐదు గంటలకు ఎన్టీఆర్ శత యంతి వేడుకలు నిర్వహించనున్నామని, కేవలం ఆంధ్ర రాష్ట్రంలోనే కాదని దేశ విదేశాల్లో ఎక్కడైతే తెలుగు వారున్నారో పార్టీలకు అతీతంగా శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం ఇప్పటివరకు పదిలంగా ఉందంటే దానిని ముందుకు తీసుకెళ్తున్నామంటే దానికి కారణం నందమూరి తారక రామారావు అని కొనియాడారు. శత జయంతి వేడుకలు పార్టీ కార్యక్రమమో, లేక పార్టీ వారి కోసం నిర్వహించే కార్యక్రమమో కాదని, పార్టీలకు భాషా ప్రాంతాలకు అతీతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు తో కలిసి పని చేసిన ప్రతిభా భారతి ఎన్.ఎం.డీ ఫరూక్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డిని ముందు పెట్టి కార్యక్రమాన్ని నడుపుతున్నామని, కార్యక్రమానికి ప్రజల్ని ఎన్టీఆర్ అభిమానుల్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, మహానుభావుడి శతజయంతి వేడుకలు తాము నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, మన్నెం పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, హయాత్ బాబా, జావీద్, రసూల్ పాల్గొన్నారు.

SBFC | SMALL BUSINESS FINCREDIT

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య:యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 27 మే, 2023 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు... ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.16-2-230, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, క్రైజెన్ హైట్స్, గాంధీనగర్, పొగతోట, నెల్లూరు - 524001.

నెల్లూరు: AP00047268,AP00072310,AP00149921,AP00153785,AP00172026,AP00178438,AP00200848,AP00208199,AP00301326,AP00317478,AP00320585, AP 00363582,AP00385819,AP00416412,AP00446767,AP00496574,AP00504244,AP00510761,AP00512282,AP00512696

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు&ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలిగియున్నది.

తెలుగు గంగ కాలువలో బాలుడు గల్లంతు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు -వెంకటగిరి హైవే రోడ్డు రాపూరు నుండి ఆరు కిలోమీటర్ల దూరం లో వున్న తెలుగంగ బ్రిడ్జి వద్ద తెలుగు గంగ కాలువలో మోడి బొయినా శ్రీనివాసు (12) జారి పడి గల్లంతు అయ్యాడు. నెల్లూరు జిల్లా పొదల కూరు మండలం ఊట్లపాలెం గ్రామానికి చెందిన మోడిబోయిన కాంతారావు కుమారుడు మోడి బొయినా శ్రీనివాసు కుటుంబ సభ్యులతో వెంకటేశ్వర స్వామి గోవింద మాలతో తిరుమలకు గురువారం పొదలకూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఇరుముడి కట్టుకుని, కుటుంబ సభ్యులు గ్రామస్తులతో ఆటోలో స్వామి వారి తిరుమలకు రాపూరు మీదుగా బయలు దేరారు. వారు రాత్రి రాపూరులో బస చేసి ఉదయాన్నే శుక్రవారం బయలు దేరి ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో రాపూరు మండలంలోని సిద్ధవరం తెలుగు గంగ కాలవ దగ్గర కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆగి కాలువ లోకి దిగిన శ్రీనివాస్ సుమారు 15 అడుగుల లోతులో నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉండ దంతో కాలవలో జారీ పడి గల్లంతయ్యాడు. ఈ సంఘటన తెలుసుకున్న రాపూరు పోలీస్ సిబ్బంది, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోటీశ్వరావు, సబ్ ఇన్‌స్పెక్టర్, క్రాంతి కుమార్, అగ్నిమాపక సిబ్బంది, రాపూరు ఎస్ఎఫ్ఓ వి కుప్పయ్య సహకారంతో సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు మొదలుపెట్టారు. బాలుని ఆచూకీ తెలియరాలేదు.

కలెక్టర్, జేసీ, డిఆర్ఓ లను కలిసిన ఎమ్మెల్సీ మురళీధర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మానాథ్, జిల్లా రెవెన్యూ అధికారి డి వెంకటనారాయణమ్మను మర్యాద పూర్వకంగా వారిని వేరు వేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈనెల 18వ తేదీ మేరీగ మురళీధర్ వెలగపూడి లోని శాసన మండలి ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అక్కడి నుంచి నెల్లూరు వచ్చిన ఆయన జిల్లా అధికారులను మర్యాద పూర్వకంగా ఒక్కొక్కరిని కలుస్తున్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై చర్చించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:విజయవాడలో వరుసగా మూడవ రోజు విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయ ణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తో పాటు గా పలువురు అధికారు లను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కలిసి ఉపాధ్యాయ సమస్యల పై చర్చించారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కలిసి ఉపాధ్యాయుల బదిలీలపై చర్చించారు. ఎంఈఓ-1, ఎంఈఓ- 2 పోస్టులపై చర్చించారు. ఎంఈఓ- 2 పోస్టులను జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో భర్తీ చేస్తున్నందున ఖాళీగా ఉన్న ఎంఈఓ-1 పోస్టులను కూడా త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు. త్వరలోనే ఎంఈఓ-1 పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. పాఠశాల విద్యా ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌ని కలిసి పెండింగ్‌లో ఉన్న వివిధ జీవోలు గురించి చర్చించారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిసి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల జీతభత్యాల పెంపు గురించి, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుల జీతాల గురించి, కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. వీలైనంత త్వరలో అన్ని అంశాలకు సంబంధించి మంచి పరిష్కారం చూపుతామని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి సెక్రటేరియట్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి ని కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్ల ప్రక్రియ 2018 నుంచి నిలిచిపోయి ఉన్నందున.. ఆ అంశంపై చర్చించి త్వరితి గతిన పూర్తిచేసేలా లెక్చరర్ల యూనియన్ నాయకులతో మాట్లాడారు.

పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని నెల్లూరు సామాజిక వన విభాగం జిల్లా అటవీ శాఖ అధికారి జి శ్రీనివాసులు కోరారు. పెరుగుతున్న కాలుష్యం మానవాళికి జరుగుతున్న పెను ముప్పును పరిరక్షించాలంటూ కేంద్ర ప్రభుత్వ రూపొందించిన పర్యావరణ రహిత జీవనశైలి కార్యక్రమం లో భాగంగా ఇవాళ తోటపల్లి గూడూరు మండలం కొత్తకోడూరు తీర ప్రాంతంలో పర్యావరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం సూచించిన ఏడు అంశాలను తీర ప్రాంత వాసులకు వివరించారు. ఇందన వనరులను, నీటిని పొదుపుగా వాడుకోవడం, సింగిల్ యూస్ చేసి ప్లాస్టిక్ ను నిషేధించడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడం, మంచి ఆహారపు అలవాట్లను చేసుకోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించడం కేంద్రం సూచించిన ప్రధాన అంశాలని ఆయన తీర ప్రాంత వాసులకు తెలిపారు. ఇలాంటి విషయాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిఎఫ్ఓ తెలిపారు. స్థానికంగా ఉన్న తీరప్రాంత మత్స్యకారులు, రైతులు ఇతర వర్గాలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించారు. కాలుష్య రహిత సమాజాన్ని భావితరాలకు భవిష్యత్తును అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సామాజిక విభాగం రేంజ్ అధికారులు శివరామకృష్ణ, శివకుమార్ రెడ్డి, సౌజన్య, హిమబిందు సుజాత పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదు..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రెజ్లింగ్ మహిళ లపై లైంగిక వేధింపులు చేస్తున్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షానవాజ్ మాట్లాడుతూ క్రీడాకారులను లైంగికంగా వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా క్రీడాకారులపై బిజెపి మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్న ట్లుగా ఉన్నాయన్నారు. ఒక పక్క "బేటీ పడావో, బేటీ బచావో" అంటూనే మరొక వైపు పాలనలో చూస్తే మహిళలకు రక్షణ కల్పించడంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, కుస్తీ పోటీలలో మల్ల యోధులుగా దృఢంగా వున్న రెజ్లర్స్ మహిళలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ మహిళ లకు రక్షణ ఎలా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పురవీధుల్లో దాదాపు నాలుగు నెలల నుంచి రెజ్లర్స్ మహిళలపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్న బ్రిజ్ భూషణ్ వల్ల లైంగిక వేధింపు లకు గురయ్యామని ఫిర్యాదు చేసి అనేక రూపాలలో ఆందోళనలు చేస్తూ చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న వారి కంప్లైంట్ పై ఎటువంటి చర్యలు తీసు కోలేదన్నారు. అత్యాచారాలు జరిగి న పలుచోట్ల నిందితులు బిజెపి వాళ్లేనని తక్షణమే బ్రిజ్ భూషణ్‌పై తగిన చర్యలు తీసుకోక పోతే రెజ్లింగ్ మహిళలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్, అహ్మద్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా, జనసేన నాయకులు షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు అల్లావుద్దీన్, మౌలానా అజీజ్, బాదుల్లా, ఉమర్, గోపాల్, హఫీజ్, హనీఫ్ పా ల్గొన్నారు.

ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలలో మండల నాయకులు

విశాలాంధ్ర- రాపూరు: టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూ రి తారక రామారావు శతజయంతి ఉత్సవా లలో భాగంగా తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి మాజీ శాసనస భ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి రాపూరు మండల నాయకులు టిడిపి మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వ ర్ రెడ్డి , తిరుపతి పార్లమెం టు అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పచ్చిగల రత్నయ్య, టిడిపి సీనియర్ నాయకులు పరంధా మ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా పది ప్రత్యేక తరగతులు

- పాఠశాల వైపు కన్నెత్తి చూడని విద్యార్థులు - ఎండ తీవ్రత అంటూ సాకులు
- విద్యార్థులు కోసం వేచి చూస్తున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - ఉలవపాడు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో తప్పిన విద్యార్థులకు జూన్ 2 నుండి జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల లో ఉత్తీర్ణత సాదించేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు మొక్కుబడిగా మారాయి.ఈ నెల 12 నుండి ఉపాధ్యాయులు తరగతులు నిర్వహిస్తున్న విద్యార్థులు మాత్రం నామమాత్రంగా హాజరు అవుతున్నారు. ఉలవపాడు మండలంలో మొత్తం 14 పాఠశాల ల నుండి 612 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 367 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. మిగతా 245 మంది జూన్ 2 నుండి జరగబోయే పరీక్షలు కు హాజరు కానున్నారు. కానీ వీరిలో చాలా మంది పలు కారణాలతో తరగతులు కు హాజరు కావడం లేదు. గ్రామీణ ప్రాంతాల వారు బస్ సౌకర్యం లేదంటూ ఎండ తీవ్రంగా ఉందంటూ పలు కారణాలతో తరగతులు కు హాజరు కావడం లేదు. ఇప్పటికే మండలంలో ఉత్తీర్ణత శాతం 60 మాత్రమే ఉంది. అయితే జూన్ 2 నుండి జరిగే పరీక్షల లో అయినా ఉత్తీర్ణత శాతం పెరుగుతుందేమో అనుకుంటే ఉపాధ్యాయులు వచ్చి పాఠశాలలో ఉన్న విద్యార్థులు రాకపోవడంతో ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రామాయపట్నం , కరేడు లోని కస్తూరిబా మరియు ఉలవపాడు ప్రభుత్వ పాఠశాల లో ఉత్తీర్ణత శాతం మరీ తక్కువగా ఉందని ఆ పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

తీరుమారకుంటే చర్యలు: డిఎల్‌డిఓ

విశాలాంధ్ర-బిట్రగుంట:సచివాలయఉద్యోగులు ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పట్ల సత్వర స్పందన లేకుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కావలి డివిజనల్ లెవెల్ అభివృ ద్ధి అధికారి ఎస్ కనక దుర్గభవాని సచివాల య ఉద్యోగులను హెచ్చరించా రు. శుక్రవారం బోగోలు మండలం లోని సిద్ధవరం వెంకటేశ్వర పాలెం జువ్వల దిన్నె, చెన్నారాయుని పాలెం గ్రామ సచివాలయాలతో పాటు బోగోలు ప్రధాన లే అవుట్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల పనితీరు సక్రమంగా లేదని ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ స్పందన నిర్వహణ, క్యాలెండర్ నాడునేడు పనుల పురోగతిలో బాగా వెనకబడి ఉన్నారని చెన్నారాయుని పాలెంలో వైద్య సిబ్బంది పనితీరు సక్రమంగా లేదన్నారు. ప్రభుత్వం ఎంతో నమ్మకంతో వారికి బాధ్యతలు అప్పగించిందని వారి పని తీరు మెరుగు పరుచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట గృహ నిర్మాణశాఖ ఏఈ వెంకటయ్య, ఆయాగ్రామ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పిఎంపి, రూడ్స్ సంస్థలకు ఆపద్బాంధవ సేవా రత్న అవార్డు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కావలిలో శుక్రవారం నిర్వహించిన ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ తృతీయ వార్షికోత్సవంలో నెల్లూరుకు చెందిన పీఎంపీ, రూడ్స్ సంస్థలకు ఉత్తమ సేవారత్న అవార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు దామ మధుసూదన్ రావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి సమాజ సేవ చేస్తున్న సంస్థల గుర్తించి ఈ అవార్డుని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గుండేమడగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ వైద్యులు డా.ఎన్. ప్రభాకర్ నాయుడు, డా.జి. ఆనంద్, డా.కె. రోహిత్, డా.ఎ. శ్రీనివాసులు అవార్డులను అందిం చారు. అవార్డులు అందుకున్న శాఖవరపు వేణుగోపాల్, షేక్ రసూల్ మాట్లాడుతూ ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ద్వారా తమకు అవార్డ్స్ రావడం చాలా సంతోషంగా ఉందని, తమ సంస్థల ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన క్యాంపులు, అన్నదాన కార్యక్ర మాలు, ఆర్థిక స్థోమతలేని వారికి జీవనోపాధి కల్పించడం, వృద్ధులు, అనాథలు, నిరాశ్రయులకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారని తమ సేవలను గుర్తించి ఈ అవార్డ్స్ అందుకున్నామన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు, పుస్తక పఠనంపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: గ్రంథాలయాల వేసవి విజ్ఞాన శిక్షణ కార్యక్రమాలలో భాగంగా 12 వ రోజు శుక్రవారం రాపూరులోని గ్రంథాల యం లో గ్రంథాలయ అధికారి జె.ధనమ్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారి ధనమ్మ మాట్లాడుతూ విద్యారులు వేసవి సెలవులలో ప్రతి ఒక్కరు గ్రంథాలయం రావాలని, విజ్ఞాన పెంపొందించేందుకు చిన్న వయస్సు నుండే గ్రంథా లయాలకు వెళ్లాలని మన సంస్కృతి సంప్రదాయాలు, సమర యోధుల గురించి మరెన్నో విషయాలు తెలుసుకోచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

సంజీవని ఆరోగ్య రథం ప్రజలకు ఉపయోగకరమని హర్షం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు ఎ. కాకర్ల సురేష్ రూపొందించిన, సంజీ వని ఆరోగ్య రథం' నియోజకవర్గం ప్రజలకు ఎంత గానో ఉపయోగ పడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 10వ రోజు 'సంజీవని ఆరోగ్య రథం' ఉదయగిరి నియోజకవర్గం సీతారామపురం మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. 160 మంది గ్రామస్థులు డాక్టర్ ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. 88 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసు కున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ , ముత్తూరు వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచులు నల్లిరామయ్య, పిన్నిబోయిన రమణయ్య, టిడిపి మండల తెలుగు యువత, రఘు, కిరణ్, విజయ్, రాజేష్, గాంధీ, శ్రీను, సింగాల సుబ్బయ్య, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సీతారామపురం మండల కోఆర్డినేటర్ ముత్తూరు సుమన్, ట్రస్టు సభ్యులు తిరుపతయ్య, కన్నా, బుజ్జి (ప్రభాకర్), కరుణ, రఘు రాములు, గ్రామస్తులు వందల సంఖ్యలో హాజరయ్యారు. కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్, 'చలివేంద్రం' నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.22వ రోజు 'అన్న క్యాంటీన్' ద్వారా 560 మంది తమ ఆకలిని తీర్చుకున్నారు. 39వ రోజు చలివేంద్రం ద్వారా 760 మంది తమ దాహం తీర్చుకున్నారు.

జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- మొదటి రోజు 400 లీటర్ల మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: నెల్లూరు జిల్లా ఏ ఎస్ పేట మండల కేంద్రంలో జనసేన మండల కన్వీనర్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక నగరాఖానా సెంటర్ సమీపంలో ఏఎస్పేట నెల్లూరు మార్గంలో ప్రత్యేక పందిరి వేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటిరోజు సుమారు 400 లీటర్ల మజ్జిగ ప్రజలకు పంపిణీ చేశారు. ఎండకాలం కావడంతో ఎక్కువగా దర్గాకు వేలాది మంది భక్తులు వస్తారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషా తెలిపారు. యాత్ర స్థలమైన ఏఎస్ పేటకు వచ్చే భక్తులకు యాత్రికులకు ప్రజలకు ఎండ తీవ్రతకు ఇబ్బందులు లేకుండా మజ్జిగ మంచినీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు.షేక్ ఆబిద్ భాష, కార్యకర్తలు బిలాల్.ఫిరోజ్.ఖాజా నవాజ్.జవీద్ నగర ఖానా సెంటర్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. 400 లీటర్లు మజ్జిగ సుమారు 2000 మందికి పైగా పంపిణీ చేశామన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు అధికంగా కాస్తున్నాయని అవసరం అయితే తప్ప ప్రజలు ఎండకు తిరగరాదని వారు తెలిపారు. బస్సుల్లో వెళ్లే ప్రయాణికులకు డాక్టర్లు ఆటోలో వెళ్లే కూలీలకు సైతం మజ్జిగ అందజేశారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర -ఉదయగిరి: మండ ల పరిధిలోని సర్వ రాబాద్ లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. ఈ పథకం ద్వారా నిర్మిస్తున్న ఎంఐ ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వేతనం 272 ప్రతి ఒక్కరు కొలతల ప్రకారం పనిచేసి పొందాలని కూలీలకు సూచించారు. వేసవి దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 గంటల లోపు పనులను ముగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతాప్ పాల్గొన్నారు.

రాపూరు డిప్యూటీ తహశీల్దారుగా సునీల్ కుమార్

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దా రుగా పనిచేస్తున్న కిషోర్ కుమార్ బదిలీ అయిన తరువాత ఆ స్థానంలో ముత్తుకూరు నుండి బదిలీ పై ఎస్. సునీల్ కుమార్ డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు చే పట్టారు.

జగనన్న కాలనీ గృహ రుణాల మేళాలో కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగనన్న కాలనీ లబ్ధిదారులకు గృహ రుణాలు అందించేందుకు నిర్వహిం చిన రుణ మేళాలో నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. స్థానిక అక్కచెరువు పాడు జగనన్న కాలనీలో శుక్రవారం ఉదయం జరిగిన ఈ రుణ మేళాలో 1,2,12,17 నుంచి 39 డివిజన్లకు చెందిన సుమారు 150 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పొదుపు పథకం ద్వారా మరో 35 వేల రూపాయల రుణాన్ని వడ్డీ లేకుండా అందించనున్నామని, ఆ మొత్తంతో ఫినిషింగ్ పనులను పూర్తి చేసి గృహాలను లబ్ధిదారులకు అంది స్తామని తెలిపారు. స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజలకు అందు బాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తామని కమిషనర్ వెల్లడించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ, డి.ఈ, ఏ.ఈలు, మెప్మా విభాగం అధికారులు, సచివాలయం వెల్ఫేర్, అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాపూరు ఆర్ఐగా బాధ్యతలు చేపట్టిన సతీష్

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండల తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా ఈ నెల బాధ్యతలు చేపట్టిన ఎం. సతీష్, కొత్త జిల్లాలు చేసిన తరువాత రాపూరులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసిన ఇద్దరు ఆర్ ఐలు, కామాక్షి, ప్రసన్న రాణి ల బదిలీ అయిన కొన్ని నెలల తరువాత కొత్తగా నెల్లూరు నుండి బదిలీ పై వచ్చిన ఎం.సతీష్ రాపూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

సచివాలయాలు తనిఖీ చేసిన తహశీల్దారు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం లోని అక్కంపేట ,వీరం పల్లి సచివాల యాలను తహశీల్దారు లక్ష్మీనారా య ణ శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బందిని వివ రాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు పరిశీలించి సంక్షేమ పథకాల అమలు గురించి వివరాలు తెలుసు కున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సచివాలయ సేవలు అందించాలని సూచించారు.

నలదలపూరు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కందు కూ రు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో వలేటి వారి పాలెం మండలం నలదల పూరు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు లు మాదాల లక్ష్మీనర సింహం, క్లస్టర్ ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనర సింహం, యూనిట్ ఇన్చార్జ్ మోదేపల్లి నారాయణ, నవులూరి కృష్ణయ్య , అత్తోట విశ్వ నాథం, అత్తోట రవి, అత్తోట రంగస్వామి, కంద్రా శీను, రూపినేని మహేశ్వరరావు, దామా సింగయ్య, కంద్రా సురేష్, అత్తోట సురేష్, రూపినేని సురేష్, అత్తోట నాగేశ్వరరావు, బత్తిన రంగా రావు, నవులూరి శ్రీను, దామా నాగార్జున, ముతకని కొండల రావు, బత్తిన వెంకటేశ్వర్లు, తలపనేని బాలకృష్ణ పాల్గొన్నారు.

కొత్తపల్లికి ఎన్టీఆర్ అవార్డు

విశాలాంధ్ర-ముత్తుకూరు: టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ కు ఎన్టీఆర్ శత జయంతి ఉత్స వా ల సందర్భం గా అవార్డు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో శుక్రవారం తిరుపతిలోని ఎస్వీఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఈ అవార్డు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి అధికారంలో ఉన్న, అధికారం లేకున్నా ఒకే పార్టీలో ఉన్నానని, పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో పార్టీని అంటి పెట్టుకొని ఉన్నాననీ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని, అందరినీ కలుపుకుని పోయే విధంగా పనులు చేస్తున్నానని ఆయన తెలిపారు. ముత్తుకూరు మండ లానికి సంబంధించి ఎన్టీఆర్ సర్జరీ ఉత్సవాల సందర్భంగా తనకుఈ అవార్డును మాజీ శాసనమండలి సభ్యులు షరీఫ్, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అవార్డు రావడంతో తనపై బాధ్యత మరింత తిరిగిందని ఈ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపు తున్నారని ఆయన తెలిపారు.

మల్లికార్జున కుటుంబానికి అండగా కామేపల్లి

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలంలోని జడ దేవి గ్రామంలో తొత్తు మల్లికార్జున అనే నిరుపేద కిడ్నీ సంబంధిత వ్యాధితో అతి చిన్న వయసులోనే మరణించారు. అతని కి భార్య, ముగ్గురు పసిపిల్లలు ఉన్నారు. ఆ పసిపిల్లలను చూస్తే హృదయం ద్రవించి పో తుందని వరికుంటపాడు సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం అన్నారు. ఆయన చొరవ తీసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రభుత్వం తరఫున రూ.10 వేలు, అతని సొంత నిధు లు రూ.5 వేలు ఆ కుటుంబానికి అందించి ఆసరాగా నిలిచారు.ఆర్థికంగా సహకారం అందించిన కామేపల్లి వెంకటరత్నంను గ్రామస్తులు అభినందించారు.

అవినాష్ రెడ్డి అనుచరుల దాడికి ఖండన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎంపీ అవినాష్‌రెడ్డి అనుచరుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలు తెలపాలని ప్రయత్నించిన మీడియా ప్రతినిధులపై దాడి చేసి వాహనం, కెమెరాలు ధ్వంసం చేయడం వైసీపీ దౌర్జన్యాలకు పరాకాష్ట అని, వైసీపీ ప్రభుత్వాన్ని, వైసీపీ నేతలను ప్రశ్నించిన, తప్పులను ఎత్తి చూపిన మీడియా ప్రతినిధులపై వైసీపీ గూండాలు దాడులు చేయడం సర్వసాధారణంగా మారిపోయిందన్నారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడి చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బీద రవిచంద్ర డిమాండ్ చేశారు.

నాటు బాంబు కలకలం

విశాలాంధ్ర- వరికుంటపాడు: వరికుంటపాడు పంచాయతీ పరిధిలోని కనియంపాడు పెద్ద చెరువు సమీపంలో అడవి పందులను వేటాడే క్రమంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నాటు బాంబులను పొలాల సరిహద్దుల్లో పెట్టారు. మేత కోసం వెళ్ళిన ఆవు నాటు బాంబు పేలి తీవ్రంగా గాయపడింది. ఆవు పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామ స్తులు తెలిపారు. పందుల కోసం నాటు బాంబులను పెట్టడం సరైన విధానం కాదని అదే ప్రమాదం మనుషులకు జరిగితే పరిస్థితి ఏమిటని గ్రామస్తులు తెలిపారు. సంబం ధిత అధికారులు ఇలాంటి అనాగరిక చర్యలను అరికట్టాలని వారు అంటున్నారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర -ముత్తుకూరు: కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుక లను శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు చెంచురామయ్య పుచ్చ ల పల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముత్తుకూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించి మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర- నెల్లూరు: కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాలెంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోనె దయాకర్, బట్టేపాటి సామియేలు, తలారి నరసింహులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: పేద వర్గాల కోసం నిరంతరం శ్రమించి నిరాడంబరంగా జీవితం సాగించి స్వాతంత్ర సమరయోధునిగా శాసనసభ్యునిగా అనేక సేవలందించిన పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కు చెందిన కె.వి చలమయ్య పేర్కొన్నారు. పుచ్చలపల్లి 38వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలంతో కర్షక కార్మిక శ్రేయస్సుకై నిరంతరం పాటుపడి వామపక్ష పార్టీలను జాగృతం చేసిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఆయన వ్యక్తిత్వం మరువలేనిదని రాజకీయ పార్టీల కతీతంగా ఆయనను అందరూ గౌరవించిన సంగతిని చలమయ్యగుర్తు చేశారు.

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని కేఎల్ నరసింహం భవనంలో శుక్రవారం కమ్యూనిస్టునేత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు కార్యదర్శి నరహరి, జిల్లా ఉపాధ్యక్షురాలు రెహనాబేగం , సిపిఎం నాయకులు అన్వర్ భాష, రంతుల్లా, ఉప్పాల యా నాదయ్య, పొట్లూరి శ్రీనివాసులు రామయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక పంచాయతీ బస్టాండ్ ఆవరణ లో సుందరయ్య చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనం గా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పుచ్చల పల్లి సుందరయ్య జీవితం యువకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరావు ఎస్ఎఫ్ఐ నాయకులు జై వి కృష్ణ మధు సురేష్ నాయకులు సుదర్శన్ వెంకటేశ్వర్లు రవి ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రమణయ్య రైతు నాయకులు పి వెంకటేశ్వర్లు , మహిళా సంఘ కార్యదర్శి కే విజయ అవాజ్ కమిటీ నాయకులు ఎస్.కె నాయబ్ రసూల్ , ఆటో ర్యాలీ యూనియన్ హమాలీలు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు సచివాలయాల ద్వారా పరిష్కరించాలి: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని 12/3 ధనలక్ష్మీపురం సచివాలయాన్ని మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్‌పెక్షన్ రిజిస్టరు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిస్టర్లతో పాటు నోటీసు బోర్డులోని ప్రభుత్వ పథకాల ప్రచార పత్రాలను పరిశీలించారు. వివిధ సంక్షేమ పథకాల అమలు రికార్డులను మేయర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలోని గృహాలలో విచారించి నూతనంగా అర్హులైన వారికి పెన్షన్లను, కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న వివిధ రకాల సేవలను గడువు లోపల పూర్తి చేయాలని తెలిపారు. స్పందన వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శులను మేయర్ ఆదేశించారు. ప్రజలకు అందించే సేవలలో సచివాలయ కార్యదర్శులంతా నిబద్ధత పాటించాలని, సంక్షేమ పథకాల అమలు లక్ష్యాలను అందుకోవాలని మేయర్ సూచించారు. పరిష్కరించ లేని సమస్య లను నగరపాలక సంస్థ లోని తమ కార్యాలయం దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో పరిష్కరించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుం టామని మేయర్ తెలిపారు. సచి వాలయ కార్యదర్శులు, వాలంటీర్లకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందా లని మేయర్‌కు సూచించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల కోసం కృషి చేద్దాం..

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పీడిత ప్రజల ప్రియతమ నేత, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సిఐటియు ఆధ్వర్యంలో పోకూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వలేటివారి పాలెం మండలం పోకూరు సచివాలయం వద్ద సిఐటియు జెండాను సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్.సరస్వతి ఆవిష్కరించారు. సుందరయ్య చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండ్లతోటి మాధవమూర్తి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయా ల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వూరి జాన్, సిఐటియు మండల సహాయ కార్యదర్శి పత్రి.భాస్కరరావు, సిఐటియు నాయకులు పి.లక్ష్మీ రాజ్యం, ఏ. శ్రీహరి, అంగన్వాడీలు ,ఆశా వర్కర్లు ఆశమ్మ,దానమ్మ, జయంపు జాలయ్య యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు,పంచాయతీ ఉద్యోగులు అబ్దుల్ భారీ, ధనలక్ష్మి పాల్గొన్నారు